W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

30-11-2025





07

## జూలూరుపాడు గ్రామ పంచాయతీ ఎన్నిక నిలిపివేత

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని జూలూరుపాడు గ్రామ పంచాయతీ ఎన్నిక ప్రక్రియను నిలిపివేస్తూ జిల్లా ఎన్నికల అధికారి(కలెక్టర్) జితేష్ వి పాటిల్ మండల పరిషత్ అధికారులకు శనివారం ఆదేశాలు జారీ చేశారు. గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల నేపథ్యంలో హైకోర్టు పెండింగ్ లో ఉన్న కేసు కారణంగా జూలూరుపాడు పంచాయతీ ఎన్నికకు సంబంధించి ఎలాంటి ప్రక్రియ చేపట్టరాదని, తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఎన్నిక నిర్వహించవద్దని సూచించారు.



# ఖమ్మం ఖిల్లాలో రేవంత్ మ్యాజిక్

## గ్రూపులకు చెక్, విపక్షాలకు షాక్!

- ‘ఉమ్మడి’ కోటలో సైలెంట్ గేమ్..
- రేవంత్ వ్యూహంలో చిక్కుకున్న ఖమ్మం రాజకీయాలు!
- బీసీ నినాదంపై ఖమ్మం సైలెంట్..
- గులాబీ బాస్ కు అందని ద్రాక్షగా మారిన లోకల్ పాలిటిక్స్!
- సిద్ధాంతాలు పక్కన పెట్టి.. ‘చేతి’లో చేయేసిన కారు..
- రేవంత్ మార్కు రాజకీయం..
- ఖమ్మం గడ్డపై ఎదురులేని ఆధిపత్యం!

ఖమ్మం బ్యూరో, మహా

తెలంగాణ రాజకీయాలకు ఖమ్మం జిల్లా ఎప్పుడూ ఒక ప్రయోగశాలనే. ఇక్కడ రాజకీయం వేడి రాష్ట్రమంతటికీ తగులుతుంది. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అఖండ విజయాన్ని అందించిన ఈ గడ్డపై, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అంశం చిచ్చు పెడుతుందని, ముఖ్యంగా కాంగ్రెస్ లోని గ్రూపు రాజకీయాలు రచ్చకెక్కుతాయని, బీఆర్ఎస్ దీన్ని అడ్వాంటేజ్ గా తీసుకుంటుందని అంతా భావించారు. కానీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేసిన ఒక్క అడుగు.. ఖమ్మం జిల్లా రాజకీయ ముఖచిత్రాన్ని మార్చేసింది. ఉమ్మడి జిల్లాలో తనదైన శైలిలో చక్రం తిప్పుతూ, గ్రూపుల గోలకు చెక్ పెట్టి, ప్రతిపక్షాలకు గొంతు లేకుండా చేసిన రేవంత్ రెడ్డి ‘పొలిటికల్ స్క్రీన్ ప్లే’ ఖమ్మం జిల్లాలో ఇప్పుడు హాట్ టాపిక్.

### ఖమ్మం జిల్లాలో రాజకీయం అంటేనే గ్రూపుల కుమ్ములాటలు

రాష్ట్రంలో ఎక్కడో కానీ, ఖమ్మం జిల్లాలో రాజకీయం అంటేనే గ్రూపుల కుమ్ములాటలు. ముగ్గురు మంత్రులు, సీనియర్ నాయకులు ఉన్న ఈ జిల్లాలో స్థానిక సంస్థల టికెట్ల పంపకం ఒక యుద్ధాన్నే తలపిస్తుందని, ఇదే అదనుగా బీసీలకు అన్యాయం జరిగిందంటూ బీఆర్ఎస్ పెద్ద ఎత్తున ఉద్యమిస్తాయని విశ్లేషకులు అంచనా వేశారు. కానీ, రేవంత్ రెడ్డి అనే ‘మాస్టర్ మైండ్’ ముందు ఈ అంచనాలన్నీ పటాపంచలయ్యాయి. కోర్టు తీర్పును సాకుగా చూపి రిజర్వేషన్ల అంశాన్ని పక్కన పెట్టిన రేవంత్, ఖమ్మం జిల్లాలో అమలు చేసిన ‘ఫ్రీ హ్యాండ్’ ఫార్ములా ఇప్పుడు విపక్షాలను దిక్కుతోచని స్థితిలో పడేసింది.

11




10

## మణుగూరు టు రామగుండం..

- రైల్వే లైన్ పనుల్లో కదలిక..
- డీపీఆర్ కు రైల్వే బోర్డు అంగీకారం

గత కొన్ని ఏళ్లుగా మణుగూరు ఏరియా ప్రజలు ఎదురుచూస్తున్న మణుగూరు టు రామగుండం కొత్త రైల్వే లైన్ నిర్మాణానికి సంబంధించిన పనుల్లో కదలిక ప్రారంభమైంది. ఈ మేరకు రైల్వే లైన్ కు సంబంధించిన డీపీఆర్ కు శనివారం కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయ అంగీకా రాన్ని ఇచ్చినట్లు సమాచారం. ఈ ప్రాజెక్టు కు సంబంధించిన వివరమైన ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) పూర్తయి రైల్వే బోర్డుకు సమర్పించినట్టు సోషల్ మీడియా వేదికగా ప్రచారం సాగుతోంది.



05

## జిమ్‌లో మైనర్ బాలికపై ప్రేమోన్మాదుల దాడి

సమాజంలో మహిళలకు, మైనర్ బాలికలకు రక్షణ లేకుండా పోతోందనడానికి సత్తుపల్లిలో జరిగిన ఘటనే నిదర్శనం. చదువుకోవాల్సిన వయసులో ప్రేమ అనే మాయలో పడి, అమ్మాయిలు నిరాకరిస్తే దాడులకు తెగబడే సంస్కృతి నానాటికీ పెరిగిపోతోంది. తాజాగా వ్యాయామం కోసం జిమ్‌కు వెళ్ళిన ఓ మైనర్ బాలికను, అక్కడి నుంచి బలవంతంగా బయటకు లాగి దాడి చేసిన ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది.



# ఆధ్యాత్మికతకు ఆలవాలంగా టీటీడీ స్థలం

## శివకేశవుల సన్నిధి.. భక్తి పారవశ్యపు పెన్నిధి

### అల్లిపురంలో అయ్యప్ప భజనల హోరు

### పులకించిన భవిష్యత్ ఆలయ ప్రాంగణం

### గోవింద నామంతో జతకట్టిన శరణు ఘోష

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కొలువుదీరబోయే పవిత్ర స్థలంలో హరిహరుల నామస్మరణ మిన్నంటింది. ప్రకృతి రమణీయత నడుమ, భక్తి భావం పరిమళించింది. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ప్రతిపాదిత ఆలయ స్థలమైన అల్లిపురం వేదికగా అయ్యప్ప స్వాములు నిర్వహించిన భజన కార్యక్రమం ఆ ప్రాంతాన్ని ఆధ్యాత్మికతతో ముంచెత్తింది. స్వామియే శరణం అయ్యప్ప అంటూ సాగిన నినాదాలు, గోవింద నామస్మరణతో పోటీపడుతూ భక్తజనులకు కనువిందు చేశాయి.

ఖమ్మం, మహా



ఖమ్మం జిల్లా అల్లిపురం గ్రామంలోని తిరుమల తిరుపతి దేవస్థానం వారి ప్రతిపాదిత భవిష్యత్ ఆలయ స్థలం శుక్రవారం నాడు భక్తి భావంతో ఉప్పొంగింది. కార్తీక మాసపు చల్లని గాలుల నడుమ, దాదాపు 200 మంది అయ్యప్ప స్వాములు ఏకమై నిర్వహించిన సామూహిక భజన కార్యక్రమం అక్కడి వాతావరణాన్ని పూర్తిగా మార్చివేసింది. నల్లని వస్త్రధారణలో, నుదుట విభూతి ధరించి, చేతులు జోడించి నిలబడిన అయ్యప్ప స్వాములను చూస్తుంటే ఆ అయ్యప్ప స్వామే స్వయంగా దిగివచ్చినట్లుగా అనిపించింది.

### ఆద్యంతం కనుల పండుగగా..

గణపతి పూజతో మొదలైన ఈ ఆధ్యాత్మిక క్రతువు, ఆద్యంతం కనుల పండుగగా సాగింది. స్వాముల కంఠం నుండి జాలువారిన హరినామ సంకీర్తనలు, అయ్యప్ప భక్తి గీతాలు అక్కడి గుట్టలు, పొలాలు, వీధుల గుండా ప్రవహించి ప్రతి ఒక్కరినీ భక్తి పారవశ్యంలో ఓలలాడించేలా చేశాయి. ముఖ్యంగా 'గోవింద... గోవింద', 'స్వామియే... శరణం అయ్యప్ప' అనే నినాదాలు ఆ ప్రాంతమంతా ప్రతిధ్వనించి, ఉత్సవ శోభను సంతరించుకున్నాయి. కేవలం భజనలే కాకుండా, అయ్యప్ప దీక్షా నియమాలు, ధర్మంపై నిర్వహించిన ఉపన్యాసాలు భక్తులలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో స్థానికులు సైతం పెద్ద ఎత్తున పాల్గొని, స్వాములకు అన్నదాన సేవలు అందించి తమ భక్తిని చాటుకున్నారు. ఈ వేడుకలో రావూరి సైదుబాబు, సంక్రాంతి నాగేశ్వరరావు, నల్లమల ఆనంద్, పత్తిపాటి వీరయ్య, సామినేని రాంబాబు, సామినేని సైదులు, మొర్రి మేకల కోటయ్య, కొండయ్య, ముత్తయ్య, నెల్లూరు కోటేశ్వరరావు, మాదినేని సతీష్, శ్రీను తదితర అయ్యప్ప స్వాములు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రాబోయే రోజుల్లో ఇక్కడ వెలయబోయే వెంకటేశ్వర ఆలయానికి ఈ కార్యక్రమం ఒక శుభసూచికగా నిలిచింది.



# ప్రకటనలు లేని పాఠశాల

## ఫలితాలే వీరి నిలువెత్తు సంతకం







- ఖమ్మం 'కమ్యూనికేషన్' కంచుకోట
- ఉపాధ్యాయులకే పాఠాలు నేర్పే 'భాషా మాంత్రికుడు'
- ముష్టికుంట టు కేంబ్రిడ్జ్ స్కిల్స్
- ఆంగ్ల భయాలను పటాపంచలు చేస్తున్న డాక్టర్ నారాయణ
- సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లను సైతం ఆకర్షిస్తున్న వినూత్న బోధన
- మూడు బోర్డుల సిద్ధాంతం .. మూడు కాలాల పాఠం
- ఆంగ్ల బోధనలో డాక్టర్ కేవీ నారాయణ కొత్త ఒరవడి

**ఖమ్మం, మహా:** ఒక వ్యక్తి విజయం వెనుక ఆర్భాటం ఉండకూడదు, కేవలం కృషి మాత్రమే ఉండాలి అని పెద్దలు చెబుతుంటారు. సరిగ్గా ఇదే సూత్రాన్ని పాటిస్తూ, ఎటువంటి ప్రచార హంగులు లేకుండా ఖమ్మం జిల్లాలో ఆంగ్ల బోధనా రంగంలో ఒక నిశ్శబ్ద విప్లవాన్ని సృష్టిస్తున్నారు డాక్టర్ కె.వి. నారాయణ. నేటి కార్పొరేట్ విద్యా వ్యవస్థలో విద్యార్థులను ఆకర్షించడానికి రంగురంగుల బ్రోచర్లు, టీవీ ప్రకటనలు ఇవ్వడం సర్వసాధారణం. కానీ, ఇవేవీ లేకుండా కేవలం 'మౌత్ టాక్' ద్వారానే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ల నుండి కళాశాల లెక్చరర్ల వరకు అందరినీ తన వైపు తిప్పుకోవడం ఒక్క డాక్టర్ నారాయణకే సాధ్యమైంది. ఆంగ్లం అంటే భయపడే వారికి అభయహస్తం ఇస్తూ, ఇంగ్లీష్‌ను ఒక భూతంలా కాకుండా.. ఒక నైపుణ్యంగా మారుస్తున్న ఆయన ప్రస్థానంపై ప్రత్యేక కథనం. ఖమ్మం జిల్లా బోనకల్లు మండలం, ముష్టికుంట అనే చిన్న గ్రామం నుంచి వచ్చిన కామిశెట్టి వెంకట్ నారాయణ (కేవీ నారాయణ) ప్రస్థానం ఎందరో గ్రామీణ విద్యార్థులకు ఆత్మవిశ్వాసాన్ని నింపుతోంది. పదో తరగతి వరకు పల్లెటూరి మట్టి వాసనల మధ్య చదివిన ఆయన, అంచలంచెలుగా ఎదిగి ఆంగ్ల సాహిత్యంలో పిహెచ్‌డి సాధించడమే కాకుండా, నేడు వేలాది మందికి మార్గనిర్దేశకుడిగా మారారు. ప్రస్తుతం ఖమ్మం ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూనే, తన నివాసంలో నిర్వహిస్తున్న 'కేంబ్రిడ్జ్ స్పోకెన్ ఇంగ్లీష్' ద్వారా ఎందరో జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు. డాక్టర్ నారాయణ శిక్షణా సంస్థలో ఉన్న ప్రత్యేకత ఏమిటంటే, ఇక్కడ డబ్బు కట్టగానే సీటు దొరకదు. అక్కడ సీటు దొరకాలంటే అదృష్టం, అంతకు మించి ఓపిక ఉండాలి. బ్యాచ్‌కి పరిమిత సంఖ్యలో మాత్రమే విద్యార్థులను తీసుకోవడం, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకపోవడమే ఇందుకు ప్రధాన కారణం. ఎక్కువ మందిని చేర్చుకొని వాణిజ్యపరంగా లాభపడాలనే ఆలోచన ఆయనలో ఏ కోశానా కనిపించదు. అందుకే ఆయన క్లాసులు వినాలంటే నెలల తరబడి వెయిట్ చేయాల్సిన పరిస్థితి ఉంది. ఒక సాఫ్ట్‌వేర్ ఉద్యోగికి ఉన్నంత తీరికలేని షెడ్యూల్ ఆయనది. ఉదయం 5 గంటలకే ప్రారంభమయ్యే 'ప్రొఫెషనల్ బ్యాచ్'లో ఉపాధ్యాయులు, లెక్చరర్లు, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు విద్యార్థులుగా మారి పాఠాలు వింటున్నారంటే ఆయన బోధనా స్థాయి ఎంత ఉన్నతమైనదో అర్థం చేసుకోవచ్చు. సాంప్రదాయ బోధనా పద్ధతులకు స్వస్తి పలికి, డాక్టర్ నారాయణ 'త్రీ బోర్డ్ మెథడ్' (మూడు బోర్డుల విధానం) అనే వినూత్న ప్రక్రియను ఎంచుకున్నారు. తరగతి గదిలో ఏకకాలంలో మూడు బోర్డులను ఉపయోగిస్తూ, తక్కువ సమయంలో ఎక్కువ సమాచారాన్ని, గ్రామర్ లింకులను విద్యార్థుల మెదడులో ముద్ర వేయడం ఆయన ప్రత్యేక శైలి. ఈ పద్ధతి వల్ల విద్యార్థుల్లో ఆంగ్లంపై ఉన్న భయం పోయి, సబ్జెక్టుపై ఆసక్తి పెరుగుతోంది. కేవలం రెండు నెలల కాలంలో, రోజుకు రెండు గంటల సాధనతో ఎవరైనా ఇంగ్లీష్‌లో అనర్గళంగా మాట్లాడవచ్చని ఆయన నిరూపిస్తున్నారు. డాక్టర్ నారాయణ వ్యక్తిత్వంలో మరో కోణం వారి సేవా దృక్పథం. పేద విద్యార్థులకు, తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలకు నామమాత్రపు ఫీజులతో లేదా ఉచితంగా శిక్షణ ఇస్తూ తన ఉదారతను చాటుకుంటున్నారు. ఆంగ్లం అనేది కేవలం ధనవంతుల సొత్తు కాదని, పట్టుదల ఉంటే పేదవాడు కూడా గ్లోబల్ లీడర్ కావచ్చని ఆయన బలంగా నమ్ముతారు. ఇక్కడ శిక్షణ పొందిన సుధాకర్ వంటి మెడికల్ రిప్రజెంటేటివ్లు, రజని వంటి ఎంబీఏ గ్రాడ్యుయేట్లు తమ కెరీర్‌లో ఉన్నత స్థానాలకు వెళ్లడానికి ఈ క్లాసులే పునాది అని గర్వంగా చెబుతున్నారు. మందుల షాపులో పనిచేసే వ్యక్తి నుంచి, మల్టీ నేషనల్ కంపెనీలో పనిచేసే మేనేజర్ వరకు అందరూ ఒకే బెంచ్ మీద కూర్చొని నేర్చుకునే వాతావరణం ఇక్కడ మాత్రమే కనిపిస్తుంది. ?ముగింపుగా చెప్పాలంటే, డాక్టర్ కె.వి. నారాయణ కేవలం ఇంగ్లీష్ గ్రామర్ నేర్పించడం లేదుబీ విద్యార్థులకు బతకడం నేర్పిస్తున్నారు, భవిష్యత్తుపై భరోసా కల్పిస్తున్నారు. ప్రచార ఆర్భాటాలు లేని ఈ 'ద్రోణాచార్యుడి' దగ్గర శిక్షణ పొందడం ఖమ్మం జిల్లా వాసులకు, ముఖ్యంగా యువతకు ఒక వరం లాంటిది.

# మణుగూరు ఏరియాలో 83 శాతం బొగ్గు ఉత్పత్తి



**మణుగూరు, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఏరియాలో నవంబర్ నెలలో 83 శాతం బొగ్గు ఉత్పత్తిని నమోదు చేసినట్టు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ తెలిపారు. శనివారం జీఎం కార్యాలయ సమావేశ మందిరంలో మీడియాతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఏరియా ఉత్పత్తి, ఉత్పాదకతల వివరాలు వెల్లడించారు. నవంబర్ నెలలో ఉత్పత్తి లక్ష్యం 10,58,500 టన్నులు కాగా, వాటిలో 8,81,433 టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగినట్టు తెలిపారు. మొత్తంగా 83 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు వెల్లడించారు. ఏప్రిల్ 1, 2025 నుండి నవంబర్ 29, 2025 వరకు ప్రోగ్రెస్సివ్ ఉత్పత్తి లక్ష్యం 72,69,500 టన్నులకు గాను 68,30,358 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి 94 శాతం సాధించామని వివరించారు. బొగ్గు రవాణాలో భాగంగా నవంబర్ నెలలో 8,32,631 టన్నులు తరలించగా, ఏప్రిల్ 1 నుండి నవంబర్ 29 వరకు మొత్తం 66,75,963 టన్నులు రవాణా చేసినట్టు తెలిపారు. ఓవర్‌బర్డెన్ తొలగింపులో లక్ష్యం 15 లక్షల క్యూబిక్ మీటర్లకు గాను 13.47 లక్షల క్యూబిక్ మీటర్లు వెలికి తీసి 90 శాతం సాధించామని చెప్పారు. అదే విధంగా, పదవీ విరమణ, మెడికల్ ఇన్వాలిడేషన్, మరణించిన ఉద్యోగుల కుటుంబాల కోసం నవంబర్ నెలలో నిర్వహించిన చెల్లింపులు, కేసుల పరిష్కారాలు, పింఛన్, గ్రాట్యుటీ తదితర సంక్షేమ కార్యక్రమాల వివరాలను జీఎం వెల్లడించారు. అలాగే 20 మందికి వారసత్వ ఉద్యోగ ఉత్తర్వులు, 13 మంది ఆధారులను మెడికల్ పరీక్షలకు, 13 మంది ఆధారులను ఓవరాల్ సీనియార్టీ రిపోర్టుకు పంపినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఏజెంట్ కొండాపురం వేణుమాధవ్, ఏజీఎం (ఐఈడి) రాంబాబు, డిజిఎం (పర్సనల్) ఎస్ రమేష్, డివైసీఎంఓ జ్యోతిర్మై, ఏరియా సెక్యూరిటీ అధికారి కే శ్రీనివాస్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి కల్లేపల్లి స్వప్నా, డివైఎస్ఈ డివిఎస్ఎన్ ప్రవీణ్, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాపర్తి ధర్మన్న ఆశయాలు కొనసాగిద్దాం



**మణుగూరు, మహా:** దోపిడీ, పీడన, వివక్షత, అసమానత అనే ప్రతి దుర్వ్యవస్థకు వ్యతిరేకంగా చివరి శ్వాస వరకు పోరాడిన సిపిఐ(ఎం.ఎల్) ప్రతిఘటన రాష్ట్ర కార్యదర్శి రాపర్తి ధర్మన్న ఆశయాలు ప్రజా ఉద్యమాలకు మార్గదర్శకమని ఐఎఫ్‌టీయూ జాతీయ కన్వీనర్ షేక్ షావలి పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు చాకలి ఐలమ్మనగర్‌లో, సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు శనివారం నిర్వహించిన అమరవీరుల సంస్మరణ సభలో ఆయన ప్రసంగించారు. గోదావరిలోయ విప్లవ ప్రతిఘటనోద్యమ నిర్మాణంలో రాపర్తి ధర్మన్న పాత్ర అమోఘమని, ఆయనలేని లోటు పూడ్చలేనిదని షావలి అభివర్ణించారు. నవంబర్ 1 నుండి 30 వరకు గ్రామాగ్రామన అమరవీరుల సంస్మరణ సభలు నిర్వహించాలని పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా, రాపర్తి ధర్మన్న భౌతికంగా దూరమైన నాలుగేళ్ల నేపథ్యంలో, కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి 41వ వర్ధంతిని సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ధర్మన్న స్మారక స్థూపం వద్ద రాపర్తి సోమమ్మ అరుణపతాకాన్ని ఆవిష్కరించి అమరులకు ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ధర్మన్న కుమారుడు శ్రీహరి, సుదాకర్, రమేష్, నరేందర్, భిక్షపతి, కనకయ్య, నర్సింగరావు, జానీ, ప్రసాద్, గోపి, పండు, లక్ష్మీ, వెంకటమ్మ, రాజెమ్మ, రమణ తదితరులు పాల్గొన్నారు.

FOLLOW: @ANNTELUGU
30-11-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన డీసీసీ అధ్యక్షులు నూతి



**ఖమ్మం, మహా:** జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) నూతన అధ్యక్షులు నూతి సత్యనారాయణ..పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డిని శనివారం నగరంలోని వారి నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా.. ఎంపీ రఘురాం రెడ్డి సత్యనారాయణకు శాలువా కప్పి అభినందించారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ఘన విజయానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు విజయాబాయి, కొప్పుల చంద్రశేఖర్, ముల్లపాటి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్ఐను సన్మానించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం, మహా:** ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్సై బి. దీప్లా ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారని, ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నర్సయ్య, కామరాజు పాల్గొన్నారు.

## భక్త రామదాసు కళాక్షేత్రాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి



**ఖమ్మం, మహా:** ఖమ్మం నగరంలో సాంస్కృతిక ప్రదర్శనలకు వేదికగా ఉన్న భక్త రామదాసు కళాక్షేత్రం ఆధునీకరణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం భక్త రామదాసు కళాక్షేత్రాన్ని మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించారు. కళాక్షేత్రం మొత్తం కలియతిరుగుతూ చేయవలసిన పనులను పరిశీలించారు. కళా క్షేత్రంలో చేపట్టవలసిన ఆధునీకరణ పనులపై టాప్ ప్రూఫ్ లీకేజీ, ఎంట్రీ, ఎగ్జిట్ గేట్, పార్కింగ్, కలర్ వాష్, పరిసరాలలో పచ్చదనం కోసం మొక్కల పెంపు, నిర్వాహణ, మరమ్మత్తు పనులపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కళలకు, కళాకారులకు పుట్టినిల్లయిన ఖమ్మం జిల్లాలో ఉన్న భక్త రామదాసు కళాక్షేత్రాన్ని ఆధునీకరించి, మౌళిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు.

## రిటర్నింగ్ అధికారులకు అవగాహన



**దమ్మపేట, మహా:** స్థానిక ఎన్నికలను సజావుగా నడిపించేందుకు మండలాభివృద్ధి అధికారి, సహాయ ఎన్నికల అధికారి బి. రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో శనివారం స్థానిక యం.పి.డి.వో కార్యాలయంలో ఆర్.ఓ (రిటర్నింగ్ అధికారి)లకు అవగాహానా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎన్నికలను సజావుగా నడిపించేవిధంగా ఏవిధంగా చర్యలు తీసుకోవాలనేది చర్చించారు. నేటి నుండి డిశంబర్ 2 వతేదీవరకు నామినేషన్లు స్వీకరించే క్రమంలో పంచాయితీల వారీగా సర్పంచ్, వార్డు సభ్యులనుండి ఏఏ పంచాయితీలలో ఎక్కడ ఎక్కడ నామినేషన్లు స్వీకరించాలనే విషయాలపై అవగాహనా కల్పించారు. మండలంలో మొత్తం 31 పంచాయితీలకు గాను 10 నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అంకంపాలెం, పట్వారిగూడెం, నాగుపల్లి, గణేష్పాడు, ఆకినేపల్లి, ముష్టిబండ, మల్కారం, మందలపల్లి, దమ్మపేట, జమేదారు బంజర లలోనామినేషన్లు స్వీకరించనున్నారు.



ఖమ్మం నగరంలోని జమ్మిబండ అమ్మవారి ఆలయం వద్ద నెలకొన్న వైన్ షాపు వివాదం రాష్ట్రవ్యాప్త చర్చకు దారితీసింది. పవిత్రమైన దేవాలయానికి ఆనుకొనే మద్యం దుకాణం ఏర్పాటు చేస్తున్న తీరుపై హిందూ ధార్మిక వాదులు భగ్గుమంటుండగా, తాజాగా ఈ వ్యవహారంపై గోషామహల్ ఎమ్మెల్యే, హిందూ టైగర్ రాజాసింగ్ నిప్పులు చెరిగారు. ఖమ్మం అధికారుల తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన ఆయన, గుడి పక్కన వైన్ షాపును అనుమతించడం వెనుక పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని ఆరోపించారు. అధికారులు వెంటనే స్పందించి ఆ నిర్మాణాన్ని తొలగించకపోతే, భక్తులే స్వయంగా రంగంలోకి దిగి ధ్వంసం చేస్తారని హెచ్చరించడం సంచలనం సృష్టిస్తోంది.

ఖమ్మం బ్యూరో, మహా




## గుడి గోడకే ఆనుకొని వైన్ షాపు

ఖమ్మం నియోజకవర్గంలోని అత్యంత ప్రాముఖ్యత కలిగిన జమ్మిబండ ప్రాంతం ఇప్పుడు వివాదాలకు కేంద్రబిందువుగా మారింది. దసరా, నవరాత్రుల సమయంలో వేలాదిగా భక్తులు తరలివచ్చే ఈ పవిత్రమైన అమ్మవారి ఆలయానికి గోడకు గోడ ఆనుకొని అన్నట్లుగా ఒక వైన్ షాపు నిర్మాణం జరుగుతుండటంపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా ఆయన స్పందిస్తూ, ఎక్సైజ్ శాఖ అధికారులు, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టారు. పవిత్రమైన ఆలయ వాతావరణాన్ని కలుషితం చేసేలా, నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఈ నిర్మాణంపై ఆయన మండిపడ్డారు.

# ఖమ్మం అధికారులకు మాస్ వార్నింగ్

- ఆ వైన్ షాపును కూల్చకపోతే ప్రజలే కూల్చేస్తారు
- అమ్మవారి గుడి పక్కనే మందు షాపా
- ఎన్ని కోట్లకు అమ్ముడుపోయారు?
- స్థానిక నేతలు కుమ్మక్కయ్యారా?
- రూల్స్ తెలియదా? కళ్లు కనబడటం లేదా?
- గుడి పవిత్రతను మంటగలుపుతారా..
- వెంటనే ఆ నిర్మాణం ఆపండి
- గోషామహల్ ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు

### లంచాలకు కక్కుర్తి పడ్డారా?

పత్రికల్లో, టీవీల్లో, సోషల్ మీడియాలో ఇంత రచ్చ జరుగుతున్నా అధికారులు ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. కేవలం లంచాలకు కక్కుర్తి పడి, దైవ సన్నిధిని అపవిత్రం చేసేలా మద్యం దుకాణాలకు అనుమతులు ఇవ్వడం సిగ్గుచేటని అధికారులను నిలదీశారు. ఎక్సైజ్ అధికారులు అసలు విధుల్లో ఉన్నారా లేక నిద్రపోతున్నారా అని ఘాటుగా విమర్శించారు. ఈ అక్రమ నిర్మాణానికి అనుమతులు ఇవ్వడానికి ఎన్ని లక్షలు, ఎన్ని కోట్లు చేతులు మారాయో ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

### మౌనం వెనుక మర్మమేమిటి?

స్థానిక రాజకీయ నాయకుల మౌనంపైనా రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గుడి పక్కన బార్ షాపు వెలుస్తుంటే అక్కడి పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు ఏం చేస్తున్నారని, మీరు కూడా అందులో వాటాలు తీసుకుని కుమ్మక్కయ్యారా అని సూటిగా ప్రశ్నించారు. దేవాలయానికి కనీసం 500 మీటర్ల దూరంలో మద్యం దుకాణాలు ఉండాలన్న కనీస నిబంధనలు కూడా ఆ వైన్ షాపు యజమానికి, అనుమతి ఇచ్చిన అధికారులకు తెలియదా అని మండిపడ్డారు. భక్తులు, స్థానికులు తనకు వీడియోలు పంపి తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, హిందూ సమాజం మనోభావాలతో ఆడుకుంటే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

### ప్రభుత్వానికి ఇదే మా అల్టిమేటం

ఈ వ్యవహారంపై ఎక్సైజ్ శాఖ మంత్రి, కమిషనర్ తక్షణమే స్పందించాలని రాజాసింగ్ అల్టిమేటం జారీ చేశారు. మున్సిపల్ అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా కడుతున్న ఆ వైన్ షాపును వెంటనే అధికారులు ధ్వంసం చేయాలని, లేనిపక్షంలో స్థానిక ప్రజలు, భక్తులే స్వయంగా ఆ నిర్మాణాన్ని కూలదోస్తారని వార్నింగ్ ఇచ్చారు. గుడి పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత అధికారులదేనని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే పరిస్థితిని కల్పించవద్దని హితవు పలికారు. ప్రజాగ్రహం కట్టలు తెంచుకోకముందే ఆ వైన్ షాపును అక్కడి నుంచి తరలించాలని, లేదంటే జరిగే పరిణామాలకు అధికారులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని రాజాసింగ్ తేల్చి చెప్పారు.




# జిమ్‌లో మైనర్ బాలికపై ప్రేమోన్మాదుల దాడి

- ప్రేమ పేరుతో నరకం.. జిమ్ నుంచి బయటకు ఈడ్చుకొచ్చి మరీ దాడి!
- అమ్మాయి కనిపిస్తే చాలు ఆగడాలు.. కటకటాల వెనక్కి సత్తుపల్లి రోమియోలు
- పోక్సో చట్టం కింద బిగుసుకున్న ఉచ్చు..
- బాలికపై దాడి కేసులో పఠాన్ షకీర్, షేక్ లాల్ మౌలా అరెస్ట్.

**సత్తుపల్లి, మహా:** సమాజంలో మహిళలకు, మైనర్ బాలికలకు రక్షణ లేకుండా పోతోందనడానికి సత్తుపల్లిలో జరిగిన ఘటనే నిదర్శనం. చదువుకోవాల్సిన వయసులో ప్రేమ అనే మాయలో పడి, అమ్మాయిలు నిరాకరిస్తే దాడులకు తెగబడే సంస్కృతి నానాటికీ పెరిగిపోతోంది. తాజాగా వ్యాయామం కోసం జిమ్‌కు వెళ్ళిన ఓ మైనర్ బాలికను, అక్కడి నుంచి బలవంతంగా బయటకు లాగి దాడి చేసిన ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై సత్తుపల్లి పోలీసులు మెరుపు వేగంతో స్పందించి నిందితులను కటకటాల వెనక్కి నెట్టారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో ప్రేమ పేరుతో మైనర్ బాలిక వెంటపడి, వేధించడమే కాకుండా.. బహిరంగంగా దాడికి పాల్పడిన ఇద్దరు యువకులను పోలీసులు అరెస్ట్ చేశారు. సత్తుపల్లికి చెందిన పఠాన్ షకీర్, షేక్ లాల్ మౌలా (అలియాస్ షరీఫ్) అనే ఇద్దరు వ్యక్తులు గత కొంతకాలంగా ఓ మైనర్ బాలికను ప్రేమించాలంటూ వెంటపడు తున్నారు. ఆ బాలిక వారి వేధింపులను భరిస్తూనే, తన మానాన తాను ఉంటోంది. అయితే వీరి పైశాచికత్వం శృతిమించి, నేరుగా భౌతిక దాడికి దిగే స్థాయికి చేరింది. ఈ నెల 26వ తేదీన సత్తుపల్లి పట్టణంలోని లలిత కుమారీ హాస్పిటల్ రోడ్డులో ఉన్న ఏవీఎస్ జిమ్‌లో సదరు మైనర్ బాలిక వ్యాయామం చేస్తోంది. ఆ సమయంలో అక్కడికి చేరుకున్న నిందితులు షకీర్, లాల్ మౌలా జిమ్ లోపలికి చొరబడి నానా హంగామా సృష్టించారు. ప్రేమించకపోతే చంపేస్తామంటూ బెదిరింపులకు దిగారు. అంతటితో ఆగకుండా, జిమ్ లోపల ఉన్న బాలికను బలవంతంగా బయటకు లాక్కొచ్చి, ఆమెపై విచక్షణారహితంగా భౌతిక దాడికి పాల్పడ్డారు. అందరూ చూస్తుండగానే జరిగిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. బాధిత బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు సత్తుపల్లి పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. మైనర్ బాలికపై దాడి జరిగిన ఘటన కావడంతో ఎస్సై ప్రదీప్ దీనిని సీరియస్‌గా తీసుకుని నిందితులపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలతో, సత్తుపల్లి ఎస్హెచ్ఓ తుమ్మలపల్లి శ్రీహరి ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా ఉంచి నిందితుల కోసం గాలించారు. ఎట్టకేలకు శనివారం నిందితులు పఠాన్ షకీర్, షేక్ లాల్ మౌలాలను అరెస్ట్ చేశారు. అనంతరం వారిని సత్తుపల్లి కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించారు. సత్తుపల్లి పట్టణంలో ఇలాంటి ఆకతాయి పనులు చేస్తే సహించేది లేదని, మైనర్ బాలికల జోలికి వస్తే కఠినమైన పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని సీఐ శ్రీహరి హెచ్చరించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి వేధింపులు దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.



## 24 గంటల పాటు త్రాగునీటి సరఫరాకు చర్యలు

**ఖమ్మం, మహా:** ఖమ్మం నగరంలో 24 గంటల పాటు త్రాగునీటి సరఫరాకు చర్యలు చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు, శనివారం ఖమ్మం నగరం 35వ డివిజన్ లో పర్యటించి 50.25 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నగరంలో చేపట్టే అభివృద్ధి పనులు నాలుగు కాలాల పాటు స్థిరంగా ఉండే విధంగా పూర్తి చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. కార్పొరేటర్లు, ప్రజలు మున్సిపల్ కమీషనర్ కు సహకరిస్తూ పారిశుధ్య నిర్వహణ మెరుగ్గా ఉండేలా చూడాలని అన్నారు. అమృత్ పథకం క్రింద ఖమ్మం మున్సిపాలిటీకి 220 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, అధికారులు, ప్రజా ప్రతినిధులు కూర్చొని చేపట్టాల్సిన పనుల యొక్క డిపిఆర్ తయారు చేయాలని అన్నారు. డిసెంబర్ నెలలో అమృత్ పనులకు టెండర్ పిలిచి రాబోయే వేసవి కాలం నాటికి పనులు పూర్తి చేయాలని, నగర వ్యాప్తంగా 24 గంటల పాటు త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని అన్నారు. నగరంలో డ్రైయిన్ నిర్మాణం కోసం మరో 200 కోట్ల పనులు జరుగుతున్నాయని అన్నారు. ఖమ్మం ఖిల్లాకు రోప్ వే సౌకర్యం కల్పించి పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామని, లకారం ప్రక్కన శిల్పారామం నిర్మిస్తున్నామని, వెలుగు మట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి చర్యలు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కార్పొరేటర్లు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆశయంతో ఉన్న అభ్యర్థులను గెలిపించండి

### సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్

**జూలూరుపాడు, మహా:** మండల వ్యాప్తంగా మూడవ విడతలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పదవిపై ఆశతో ఉన్నోడి కన్నా, ఆశయంతో నిత్యం ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్న అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ కోరారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు గ్రామాలలో ఏకగ్రీవాల పేరుతో జరుగుతున్న ప్రయత్నాలు ప్రజాస్వామ్యాన్ని అపఅహాస్యం చేస్తున్నాయని ఆయన అన్నారు. ఏకగ్రీవాలపై సమగ్ర విచారణ జరిపించాలని ఎన్నికల సంఘాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఏకగ్రీవ ఎన్నికల వల్ల కులం, డబ్బు, ప్రతిపాదనతో పెత్తందారులకు, ధనవంతులకు మాత్రమే రాజకీయ అవకాశం దక్కుతుందని తెలిపారు. దీనివలన ప్రజలకు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో పోటీ చేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థుల్ని గెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి యాస నరేష్, మండల కమిటీ సభ్యులు వి చందర్ రావు, గార్లపాటి వెంకటి, కనక, జె రాధాకృష్ణ, దారావత్ రమేష్, బోడ అబిమిత్ర, బొల్లి లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.



# సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో

- ఉద్యమ స్ఫూర్తిని చాటిన ఖమ్మం బీఆర్ఎస్
- కేసీఆర్ త్యాగమే తెలంగాణకు ఊపిరి
- ఖమ్మంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం
- చరిత్రను గుర్తుచేసుకుంటూ కాంగ్రెస్ కుట్రలను ఎండగడుతూ.. ఘనంగా దీక్షా దివస్



**ఖమ్మం, మహా:** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజు నవంబర్ 29. స్వరాష్ట్ర ఆకాంక్ష కోసం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా నిర్వహించే 'దీక్షా దివస్' వేడుకలు ఖమ్మం జిల్లాలో అత్యంత ఘనంగా జరిగాయి. 'కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో' అనే నినాదంతో నాడు ఢిల్లీ పీఠాన్ని కదిలించి, కేంద్ర ప్రభుత్వ మెడలు వంచి తెలంగాణ ప్రకటన వెలువడేలా చేసిన చారిత్రక ఘట్టాన్ని బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా స్మరించుకున్నాయి. ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం (తెలంగాణ భవన్) వేదికగా శనివారం నాడు దీక్షా దివస్ వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, కందాల ఉపేందర్ రెడ్డి, బానోతు చంద్రావతి, లింగాల కమల్ రాజు తదితరులు హాజరై ఉద్యమ జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. వేడుకల్లో భాగంగా ముందుగా పార్టీ కార్యాలయ ఆవరణలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద జిల్లా నేతలు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేసీఆర్ భారీ చిత్రపటానికి నేతలు, కార్యకర్తలు భక్తిశ్రద్ధలతో పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉద్యమ సమయాన్ని తలపిస్తూ భావోద్వేగభరితంగా సాగింది. నాడు కేసీఆర్ చేపట్టిన దీక్షా దివస్ ఘట్టాలకు సంబంధించిన అరుదైన చిత్రాలతో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చావు నోట్లో తలపెట్టి కేసీఆర్ చేసిన పోరాట పటిమను కళ్లకు కట్టేలా ఉన్న ఈ చిత్ర ప్రదర్శనను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు, పార్టీ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని 'జై తెలంగాణ, జై కేసీఆర్' నినాదాలతో హోరెత్తించారు.

## సారపాక వార్డ్ నెంబర్‌గా నామినేషన్ వేసిన బత్తుల

**బూర్గంపహాడ్ మహా:** సారపాక పంచాయతీ పరిదిలో నిరంతరం ప్రజాల పక్షాన ఉద్యమాలు పోరాడుతున్న సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు సారపాక పంచాయతీ లో16వ వార్డులో ఈరోజు నామినేషన్ వేయడం జరిగింది. అందుకు ప్రజల తరఫున పోరాడుతున్న ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజల కోసమే పనిచేస్తున్న నాయకుడు బత్తుల వెంకటేశ్వర్లు అందుకు 16వ వార్డులో ప్రజలందరూ తనని గెలిపించి ఇంకా మరింత ప్రజా ఉద్యమాలకు ప్రాణం పోయవలసిన అవసరం ప్రజలపైనే ఉందని అన్నారు, అదేవిధంగా ఈరోజు పంచాయితీ వార్డులుకు గాని సర్పంచ్లు కు పోటీలు పడుతున్న పరిస్థితి ప్రజల పక్షాన పోరాటాలు చేసేవారు కరువయ్యారు కానీ ఎన్నికలు వస్తే కుప్ప తప్పులుగా పోటీ పడుతున్న పరిస్థితి ఒక్క పని చేయనివారు ఇళ్లల్లో నుంచి బయటకు రానివారు ఈరోజు బయటికి వచ్చి నామినేషన్లు విపరీతంగా చేస్తున్న పరిస్థితి ఇది ప్రజాస్వామ్యం కాబట్టి ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికల్లో నిలబడు తున్నారు ఒకవేళ గెలిచిన వారు ప్రజలకి పనిచేయాలని తెలిపారు ఎంతో గంత డబ్బులు పెట్టి వార్డునెంబర్లు గ గెలిచి



వారి ఇంట్లో ఉంటే సరిపోదని ప్రజల కోసం ప్రజల తరఫున పనిచేసే వాళ్ళని గెలిపించుకోవాలని వారికి ఓటు వెయ్యాలని ఈ సందర్భంగా కోరుతున్నారు. అంతేకాకుండా సర్పంచిగా పోటీ చేసిన ప్రతి ఒక్కరూ పోటీలో నిలబడాలని కూడా ఈ సందర్భంగా కోరుతున్నాం వార్డు నెంబర్లు ఇతర చేసుకోవచ్చు కానీ సర్పంచులు చేసుకోకుండా నిలబడితే బాగుంటుందని అన్నారు అందుకు ప్రజలు పక్షాన పని చేసే బత్తుల వెంకటేశ్వర్లు వార్డు నెంబర్ గా గెలిపించుకోవాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యురాలు పాపినేని సరోజన సుల్తాన్ పాల్గొన్నారు




# గల్లీలో దోస్తీ.. ఢిల్లీలో కుస్తీ

- సిద్ధాంతాలకు తిలోదకాలు.. గెలుపే బంధువు!
- పగలు పార్టీల ఫైటింగ్.. రాత్రిపూట సీట్ల సెట్టింగ్!
- జెండా పక్కన పెట్టి.. అజెండా మార్చేశారు
- సంప్రదింపులు.. బుజ్జగింపులు.. సెటిల్మెంట్లు
- గ్రామాల్లో నయా దందా!

**ఖమ్మం బ్యూరో, మహా:** తెలంగాణ పల్లెల్లో ప్రస్తుతం రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోయింది. ఒకప్పుడు సిద్ధాంతాలు, పార్టీ జెండాలు, నాయకుల పిలుపులే శిరోధార్యంగా ఉండే గ్రామ రాజకీయాలు.. నేడు పూర్తిగా వ్యాపారమయంగా, అవసరార్ధ రాజకీయాలుగా రూపాంతరం చెందాయి. రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో ఒకరిపై ఒకరు కత్తులు దూసుకునే బద్ధ శత్రువులైన పార్టీలు, గ్రామ పొలిమేరల్లోకి వచ్చేసరికి మిత్రులుగా మారిపోతున్నారు. "నువ్వా నేనా" అంటూ అసెంబ్లీ వేదికగా సవాళ్లు విసురుకునే పార్టీల క్యాడర్, గ్రామ పంచాయతీ ఎన్నికల బరిలో మాత్రం "నువ్వు సర్పంచ్.. నేను ఉప సర్పంచ్" అంటూ వాటాలు వేసుకుంటున్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల కోలాహలంలో ప్రజాస్వామ్య విలువల కంటే.. తెరచాటు ఒప్పందాలు, చీకటి సెటిల్మెంట్లదే పైచేయిగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగడంతో పల్లె రాజకీయాలు రసవత్తరంగా మారాయి. అయితే, ఈసారి ఎన్నికల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా విచిత్రమైన పోకడలు, అనూహ్యమైన పొత్తులు తెరపైకి వచ్చాయి. రాష్ట్రంలో అధికారం కోసం హెూరాహెూరీగా తలపడే కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు.. క్షేత్రస్థాయిలో మాత్రం తమ స్వలాభం కోసం సిద్ధాంతాలను పాతరేశాయి. గ్రామాల్లో తమ పట్టు నిలుపుకోవడమే ఏకైక లక్ష్యంగా నాయకులు విచక్షణా రహితంగా పొత్తులకు తెరలేపారు. కొన్ని చోట్ల కాంగ్రెస్–బీజేపీ కలిసి పోటీ చేస్తుంటే, మరికొన్ని చోట్ల బీఆర్ఎస్–కాంగ్రెస్, ఇంకొన్ని చోట్ల కమ్యూనిస్టులు–బీజేపీ ఇలా.. ఏ పార్టీ ఎవరితో కలసి నడుస్తుందో సామాన్య ఓటరుకు అర్థం కాని అయోమయ పరిస్థితి నెలకొంది. కేవలం ప్రత్యర్థి వర్గాన్ని ఓడించడమే లక్ష్యంగా, నిన్నటి వరకు బద్ధ శత్రువులుగా ఉన్నవారు నేడు మిత్రులుగా మారి నామినేషన్లు దాఖలు చేయడం చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా ఈ ఎన్నికల్లో "అడ్జస్ట్‌మెంట్ పాలిటిక్స్" తారాస్థాయికి చేరాయి. గ్రామ సర్పంచ్ పీఠం ఒక పార్టీకి దక్కితే, ఉప సర్పంచ్ పదవిని మరో పార్టీకి, వార్డు మెంబర్లను ఇంకో వర్గానికి పంచుకుంటూ ముందుగానే ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలే తమ నాయకుడిని ఎన్నుకోవాలన్న కనీస స్పృహ లేకుండా, నాయకులే కూర్చుని పదవులను పంపకాలు చేసుకోవడం గమనార్హం. ఎన్నికల బరిలో ప్రత్యర్థులు ఎవరూ లేకుండా చూసుకునేందుకు సామ, దాన, భేద, దండోపాయాలను ప్రయోగిస్తున్నారు. నామినేషన్ వేయడానికి సిద్ధమైన ఇతర అభ్యర్థులను మొదట సంప్రదింపుల పేరుతో పిలిపించి, ఆపై బుజ్జగింపులతో మెత్తబరిచి, అప్పటికీ వినకపోతే బెదిరింపులు లేదా భారీ ఎత్తున నగదు ఎరగా చూపి "సెటిల్మెంట్లు" చేస్తున్నారు. ఈ తతంగమంతా బహిరంగ రహస్యం గానే సాగుతోంది. మరో ఆసక్తికరమైన, ఆందోళన కరమైన అంశం ఏమిటంటే.. ఆర్థిక బలం లేని పార్టీలతో లేదా బలహీనంగా ఉన్న వర్గాలతో ప్రధాన పార్టీల నాయకులు రూపాయి తరహాలో ప్యాకేజీ ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు.

మహా పత్రిక
ANN తెలుగు



# జూలూరుపాడు గ్రామ పంచాయతీ ఎన్నిక నిలిపివేత

## ఆదేశాలు జారీచేసిన జిల్లా ఎన్నికల అధికారి

**జూలూరుపాడు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని జూలూరుపాడు గ్రామ పంచాయతీ ఎన్నిక ప్రక్రియను నిలిపివేస్తూ జిల్లా ఎన్నికల అధికారి(కలెక్టర్) జితేష్ వి పాటిల్ మండల పరిషత్ అధికారులకు శనివారం ఆదేశాలు జారీ చేశారు. గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల నేపథ్యంలో హైకోర్టు పెండింగ్ లో ఉన్న కేసు కారణంగా జూలూరుపాడు పంచాయతీ ఎన్నికకు సంబంధించి ఎలాంటి ప్రక్రియ చేపట్టరాదని, తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఎన్నిక నిర్వహించవద్దని సూచించారు. జూలూరుపాడుకు చెందిన మాజీ ఉప సర్పంచ్ తాళ్లూరి రామారావు జూలూరుపాడు గ్రామ పంచాయతీ మధిర తాలూకాలో ఉన్నందున దాన్ని ఏజెన్సీ గ్రామ పంచాయతీగా ప్రకటించడం సరికాదని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలోనే గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. జూలూరుపాడు గ్రామ పంచాయతీ ఎస్టీ మహిళకు కేటాయిస్తూ రిజర్వేషన్ ఖరారు చేశారు. మండలంలోని గ్రామ పంచాయ తీలకు మూడో విడతలో ఎన్నికలు నిర్వహిం చనుండగా, నామినేషన ప్రక్రియ డిసెంబర్ 3 నుంచి 5వ తేదీ వరకు చేపట్టాల్సివుంది. ఈ క్రమంలోనే జూలూరుపాడుకు సంబంధించి హైకోర్టులో పిటిషన్ ఉన్నందున ఎన్నికల ప్రక్రియ నిలిపి వేయాలంటూ కలెక్టర్ ఆదేశించారు.

## చారిత్రాత్మక వేడుకకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** చారిత్రాత్మక వేడుకకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 2న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి "డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ" ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించి చేపట్టాల్సిన చర్యలపై శనివారం యూనివర్సిటీ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సమగ్ర సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రతిష్టాత్మకంగా ఎలాంటి లోపాలూ లేకుండా నిర్వహించేందుకు ప్రతి శాఖ అత్యంత సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని కలెక్టర్ స్పష్టం చేశారు. డిసెంబర్ 2న మధ్యాహ్నం 2 గంటలకు ఐడిఓసి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్‌లో హెలికాప్టర్ ల్యాండింగ్ ఉంటుందని హెలిపాడ్ పరిసరాల్లో గ్రీన్ రూమ్ వాహనం భద్రతా చర్యలు పరిశుభ్రత వంటి అంశాలను కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. స్టేట్ చాంబర్ వద్ద కూడా పరిశుభ్రతను నిర్ధారించి సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ శిలాఫలకం వద్దకు చేరుకునే వివిఐపీల రవాణా కోసం మినీ బస్సులు ఏర్పాటు చేసి ఈ ప్రక్రియను పాల్వంచ తాసిల్దార్ పర్యవేక్షించాలని ఆదేశించారు. శిలాఫలకం వద్ద పూల అలంకరణ గ్రీన్ మ్యాట్ ఏర్పాట్లు వీఐపీల ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు ఉండేలా మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.



## నాగినేనిప్రోలు సర్పంచి అభ్యర్థిగా బానోత్ రాజి నామినేషన్

**బూర్గంపహాడ్ మహా:** బూసి రెడ్డి శంకర్ రెడ్డి గారి ఆశీస్సులతో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి శ్రీమతి బానోత్ రాజి మరియు వార్డు అభ్యర్థులు గా పోటీ చేస్తున్న మద్దెబోయిన నాగమణి తదితరులుతొలి దశలో జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికలకు బూర్గంపాడు మండలం నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఇండిపెండెంట్ (శ్రీ.బూసిరెడ్డి శంకర్ రెడ్డి అభ్యర్థిగా) అభ్యర్థిగా శ్రీమతి బానోతు రాజి నామినేషన్ దాఖలు చేశారు. శ్రీసూరెడ్డి సందారెడ్డి బలపరిచారు. సర్పంచ్ అభ్యర్థితో పాటు వార్డు సభ్యులుగా గాదే పెద్దిరెడ్డి, మద్దెబోయిన నాగమణి, మిరియాల మంగమ్మ, బానోతు శంకర్, తేజావత్ జ్యోతి, బానోత్ భాస్కర్, భానోత్ గణేష్ లతోపాటు బూసిరెడ్డి శంకర్ రెడ్డి అభ్యర్థులుగా పలువురు గ్రామ వార్డులకు సభ్యులుగా నామినేషన్లు దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో దౌపాటి రామకృష్ణ దీపంగి రామచందర్ చిలంకూరి భాస్కర్ మారం రామచంద్రారెడ్డి మదమంచి రాజేష్ తదితరులు ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ వినతిపత్రం అందజేత



**తల్లాడ, నవంబర్ 30 ( మహా):** తల్లాడ మండలంలో పంచా యతీ ఎలక్షన్స్ సందర్భంగా తల్లాడ మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ఫోటోగ్రాఫర్ అధ్యక్షుడు గుమ్మా రామకృష్ణ అధ్యక్షతన సూపర్డెంట్ కి పంచాయతీ ఎలక్షన్ లో వీడియోగ్రఫీ వర్క్ నిమిత్తం ప్రభుత్వం నుంచి ఏదైనా అవకాశం ఉంటే తల్లాడ మండలంలో ఉన్నటువంటి ఫోటోగ్రాఫర్లకు వర్క్ ని షేర్ చేయాలని వారు వినతిపత్రాన్ని తల్లాడ మండల ఎండిఓ ఆఫీస్ సూపర్డెంట్ కి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల ఫోటోగ్రాఫర్ల ప్రెసిడెంట్ గుమ్మా రామకృష్ణ, గురిజాల నారాయణరావు , ఎస్ కే ఆసిఫ్, చిట్టెం రామారావు, కిషోర్ ఫోటో అండి వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని ఐసిడిఎస్ అధికారులు



**టేకులపల్లి - మహా:** టేకులపల్లి మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో 11.30 నిమిషాలు దాటిన ఖాళీ కుర్చీలే దర్శనమిస్తున్నాయి. సమాచారం కోసం కార్యానికి వెళ్తే ఒక అధికారి కూడా కార్యాలయంలో ఉండడం లేదని చేసేదేమీ లేక వేచి ఉండలేక తిరిగి వెళ్లిపోతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఐసిడిఎస్ అధికారులు స్థానికంగా ఉండకపోగా సదురా ప్రాంతం నుండి వస్తున్నప్పటికీ సమయానికి రావడం లేదనే ఆరోపణలు ఎప్పుడు వినిపిస్తూనే ఉన్నాయి. కానీ ఐసీడీఎస్ కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ నెలలో ఐదు రోజులు కూడా విధులకు హాజరు కాదని విధులకు హాజరైన రోజు తనతో పాటు మరొకరిని తీసుకొస్తారని మరల రెండు గంటలకి వెళ్లిపోతారని జూనియర్ అసిస్టెంట్ పై అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఐసిడిఎస్ పిఓ జూనియర్ అసిస్టెంట్ కి పూర్తిస్థాయిలో సహకారం అందిస్తున్నారని అందుకే విధులకు హాజరుకారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉన్నత స్థాయి అధికారులు విచారణ జరిపించి జూనియర్ అసిస్టెంట్ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఐ సి డి ఎస్ పి ఓ మంగతారా ను వివరణ కోసం కార్యాలయానికి వెళ్తే లేకపోవడంతో చరవాణి ద్వారా సంప్రదించగా స్పందించలేదు.

## 10 నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు

**నేలకొండపల్లి, మహా:** డిసెంబర్ 14 న జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల కు సంబంధించి నామినేషన్ కేంద్రాలను ఎంపిక చేశారు. మండలం లోని 32 గ్రామపంచాయతీలలో 300 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ పత్రాలను స్వీకరించేందుకు 10 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ నెల 30 నుంచి డిసెంబర్ 2 వరకు నామినేషన్ల ప్రక్రియ చేపట్టనున్నారు. నామినేషన్ కేంద్రాల ను ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి శివ లు శుక్రవారం పరిశీలించారు. అధికారులను నియమించినట్లు తెలిపారు.

## రోడ్డు విస్తరణ పేరుతో పేదల ఇళ్లను కూల్చోద్దు.



**ఖమ్మం సిటీ, మహా:** రోడ్డు విస్తరణ పేరుతోటి పేదల ఇళ్లను కూల్చొద్దు అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ కోరారు. శనివారం సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగరం మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. తర్వాత మోతి నగర్ లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు సిపిఎం ప్రతినిధి బృందం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కమిషనర్ ఆ ప్రాంతం అంతా తిరిగి ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాలని ఆదేశాలిచ్చారు. అనంతరం కార్పొరేషన్ వద్ద జరిగిన సభకు సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు వజేనేపల్లి శ్రీనివాసరావు, పత్తిపాక నాగ సులోచన, సిపిఎం ఖమ్మం డివిజన్ డివిజన్ నాయకులు 31 డివిజన్ కార్పొరేటర్ ఎర్ర గోపి, సిపిఎం ఖమ్మం 3 టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ సైదులు, షేక్ హిమామ్, యర్రా రంజిత్, షేక్ బాబు పాల్గొన్నారు.

## 15 రోజులే గడువు.. ఆపై జరిమానాల మోత



**ఖమ్మం, మహా:** పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ఖమ్మం నగరపాలక సంస్థ (కేఎంసీ) ప్లాస్టిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించింది. నగరంలో ప్రమాదకరమైన ప్లాస్టిక్ వినియోగాన్ని గణనీయంగా తగ్గించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ అధికారులను ఆదేశించారు. శనివారం జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్లాస్టిక్ మహమ్మారిని తరిమికొట్టేందుకు రాబోయే 15 రోజుల పాటు నగరవ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# కౌలు రైతు ఆత్మహత్యాయత్నం

## పురుగుల మందు తాగి స్వెల్ఫీ వీడియో లో వేడుకోలు



**నేలకొండపల్లి, నవంబర్ 29 మహా:** అప్పులు బాధ తట్టుకోలేక ఓ కౌలు రైతు ఆత్మహత్యాయత్నం కు పాల్పడ్డాడు. స్థానికుల కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని శంకరగిరితండా గ్రామానికి చెందిన బాణోత్ వీరన్న (27) అనే కౌలు రైతు వ్యవసాయం లో నష్టాలు అధిగమించలేక శనివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం. కు పాల్పడ్డాడు. శంకరగిరితండా తో పాటు, ముదిగొండ మండలం లోని మాధాపురం తదితర గ్రామాలలో 10 ఎకరాలు కౌలు కు తీసుకున్నాడు. అందినకాడికల్లా అప్పులు తెచ్చి... పత్తి, మిర్చి, వరి పంటలను సాగు చేశాడు. కాలం కలిసిరాక. దిగుబడులు లేక, వ్యవసాయంలో నష్టాలు వచ్చాయి. దీంతో దాదాపు రూ.15 లక్షల వరకు అప్పులైయ్యాయి. దీంతో శనివారం ఓ పొలం లో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం కు "పాల్పడి.. సెల్ఫీ వీడియో ను తీసుకున్నారు. ఈ సందర్భంగా సదరు రైతు మాట్లాడారు...వ్యవసాయం లో నష్టాలు వచ్చాయి. ధరలు లేక ఇబ్బందులు పడ్డాను... నష్టాలను పూడ్చలేనంతగా ఉన్నాయి. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి... సబ్సీడీలు ఇవ్వాలి... కౌలు, రైతులు కౌలు కట్టలేని వారిని రైతులు కూడ ఆదుకోవాలి... అంటూ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం కు పాల్పడ్డాడు. అదే సమమంలో అటుగా వెళ్తున్నా వారు గమనించి వెంటనే ఖమ్మం తరలించారు. ప్రస్తుతం ఓ ప్రవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు బాధిత రైతు ను కాపాడాలని వేడుకుంటున్నారు.

# కెసిఆర్ పోరాటంతోనే తెలంగాణ



**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** కెసిఆర్ పోరాటంతోనే తెలంగాణ రాష్ట్ర వచ్చిందని ఈ విషయాన్ని కాంగ్రెస్ పెద్దలు గ్రహించాలని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని శనివారం బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ లో నిర్వహించిన దీక్ష దివస్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా ప్రగతి మైదానంలో అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధనలో సింగరేణి కార్మికులు కూడా కీలక పాత్ర పోషించారని అన్నారు. నాడు కెసిఆర్ తెచ్చిన తెలంగాణ వల్లే నేడు ఎంతో మంది నాయకులు ప్రజా ప్రతినిధులుగా పదవులు అనుభవిస్తున్నారని అది కాంగ్రెస్ నాయకులు తెలుసుకోవాలని అన్నారు. కెసిఆర్ లేని తెలంగాణ ఎవరు చూడలేరని అన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. బీసీలను మోసం చేసి రిజర్వేషన్లకి అడ్డుపడ్డారని దమ్ముంటే ఎంపీటీసీ ఎన్నికల కైనా బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలని అన్నారు. స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చూపెడతామని అందుకు కార్యకర్తలంతా సిద్ధంగా ఉండాలని అన్నారు. జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు మాట్లాడుతూ కేసీఆర్ చేసిన అంకుటిత దీక్ష వల్లనే మనకు తెలంగాణ వచ్చిందని ఎంతోమంది నాయకులు తెలంగాణ కోసం కష్టపడిన చివరికి సాధించలేకపోయారని కానీ అది కేసీఆర్ వల్లే సాధ్యమైందని అన్నారు. కెసిఆర్ తెలంగాణ తీసుకురావడం వల్లనే ఈరోజు ముఖ్యమంత్రి స్థానంలో రేవంత్ రెడ్డి ఉన్నారని లేకుంటే ఇలాంటి పదవులు వచ్చాయా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఇంచార్జ్ రావులపల్లి రాంప్రసాద్, పాల్వంచ నాయకులు మంతపురి రాజు గౌడ్, కొట్టి వెంకటేశ్వర్లు, కాంపెల్లి కనకేష్, సింధు తపస్వి, సంకు బాపన అనుదీప్, బత్తుల వీరయ్య, రాజశేఖర్, నవతన్, మాజీ ఎంపీపీలు సోనా, శాంతి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధికి.. మణుగూరులో వృత్తి శిక్షణ తరగతులు



**మణుగూరు, మహా:** మహిళల స్వావలంబన, ఆర్థిక స్థిరత్వం, కుటుంబ జీవన ప్రమాణాల మెరుగుదలే లక్ష్యంగా సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా సేవా సమితి ఆధ్వర్యంలో పలు వృత్తి శిక్షణా కార్యక్రమాలు శనివారం ప్రారంభమయ్యాయి. పివి కాలనీలోని సింగరేణి సేవా సమితి భవనంలో టైలరింగ్, జ్యూట్ బ్యాగ్ తయారీ వంటి కోర్సులకు ఉచిత శిక్షణ తరగతులను సేవా సమితి అధ్యక్షురాలు దుర్గం సుమతి రామచందర్, డిజిఎం (పర్సనల్), ఏరియా అధికార ప్రతినిధి ఎస్ రమేష్ లు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సేవా సమితి అధ్యక్షురాలు దుర్గం సుమతి రామచందర్ మాట్లాడుతూ.. మహిళల సాధికారత అంటే కుటుంబ ఆర్థిక బలమని, సింగరేణి గతంలోలా ఇప్పటికీ మహిళలను స్వయం ఉపాధి దారులుగా తీర్చిదిద్దడంలో ముందుంటోందన్నారు. 2002 నుండి మణుగూరు ఏరియాలో చేపట్టిన అనేక శిక్షణా కార్యక్రమాల వల్ల వందలాది మహిళలు ఇళ్లలోనే ఆదాయ వనరులు సృష్టించి విజయవంతమైన వ్యాపారులుగా ఎదిగారని తెలిపారు. అదే ఉత్సాహంతో తాజా కోర్సుల్లో చేరిన మహిళలు నైపుణ్యాలను పెంపొందించుకొని చిన్న యూనిట్లు, స్వయం ఉపాధి కేంద్రాలు స్థాపించి ఆర్థికంగా ఎదగాలని సూచించారు. శిక్షణ పూర్తిచేసిన వారికి హైదరాబాద్ ఖాదీ గ్రామోద్యోగ్ మహావిద్యాలయ్ సర్టిఫికెట్లు అందజేయబడతాయని, అవి భవిష్యత్ ఉపాధి అవకాశాలకు ఎంతో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్ సేవా సెక్రటరీ షాకీరా, ఇల్లందు లేడీస్ క్లబ్ సభ్యులు, సేవా సభ్యులు పెద్ద సంఖ్యలో శిక్షణ పొందుతున్న మహిళలు పాల్గొన్నారు.

# సర్పంచ్ పీఠమే లక్ష్యంగా కదలిరండి

- ఖమ్మం జిల్లాలో బీజేపీ సత్తా చాటాలి
- మిత్రపక్షాలతో సమన్వయం.. గెలుపే మన ధ్యేయం
- బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు
- నామినేషన్ల సరళిపై క్షేత్రస్థాయి పర్యటన





**ఖమ్మం, మహా:** ఖమ్మం జిల్లాలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల సమరంలో భారతీయ జనతా పార్టీ తనదైన ముద్ర వేయాలని, వార్డు సభ్యుడి నుంచి సర్పంచ్ పీఠం వరకు మెజారిటీ స్థానాల్లో విజయం సాధించి జిల్లాలో బీజేపీ సత్తా చాటాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పిలుపు నిచ్చారు. ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా శనివారం ఆయన జిల్లావ్యాప్తంగా సుడిగాలి పర్యటన చేశారు. క్షేత్రస్థాయిలో నామినేషన్ల సరళిని, పార్టీ అభ్యర్థుల సన్నద్ధత ను ఆయన స్వయంగా పరిశీలిం చారు. ముఖ్యంగా కొనిజర్ల, కారేపల్లి, చింతకాని తదితర మండలాల్లో పర్యటించిన నెల్లూరి, అక్కడ నామినేషన్లు దాఖలు చేస్తున్న బీజేపీ అభ్యర్థులను కలిసి వారికి ధైర్యాన్ని, భరోసాను కల్పించారు. ఈ సందర్భంగా నెల్లూరి కోటే శ్వరరావు పార్టీ శ్రేణులకు కీలక దిశానిర్దేశం చేశారు. జిల్లాలో బీజేపీ బలంగా ఉన్న ప్రతిచోటా అభ్యర్థులు గెలుపే ఏకైక లక్ష్యంగా ప్రచారం నిర్వహించాలని సూచిం చారు. అదేవిధంగా పార్టీ బలం తక్కువగా ఉన్న ప్రాంతాల్లో వ్యూహాత్మకంగా వ్యవహరించాలని కార్యకర్తలకు సూచించారు. అక్కడ పోటీలో ఉన్న మిత్రపక్షాలకు లేదా పార్టీకి సానుకూల దృక్పథం ఉన్న అభ్యర్థులకు సంపూర్ణ సహకారం అందించి, వారి గెలుపునకు కూడా బీజేపీ శ్రేణులు కృషి చేయాలని స్పష్టం చేశారు. నాయకులు, కార్యకర్తలు ఎక్కడా సమన్వయ లోపం లేకుండా కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. నామినేషన్ల ప్రక్రియ మొదలుకొని పోలింగ్ ముగిసే వరకు ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆయన ఉద్బోటిం చారు. గ్రామాల్లో బీజేపీకి పెరుగుతున్న ఆదరణను ఓట్లుగా మలుచుకోవాలని, ప్రజల సమస్యలపై పోరాడే వారికే పట్టం కట్టేలా ఓటర్లను చైతన్యప రచాలని తెలిపారు. ఈ పర్యటనలో ఆయనతో పాటు పలువురు జిల్లా, మండల స్థాయి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థ ఎన్నికలలో కాషాయం జండా ఎగరాలి

**ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు**



**తల్లాడ, మహా:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాలలో పోటీకి సిద్ధంగా ఉన్నామని తల్లాడ మండల అధ్యక్షుడు చల్ల నాగులు తెలిపారు. శనివారం అధ్యక్షుడు చల్ల నాగుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ఖమ్మం పార్లమెంటు కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు హాజరై నాయకులకు దిశ నిర్దేశం చేశారు. రానున్న పంచాయతీ ఎన్నికలలో పంచాయతీ నుంచి బిజెపి పార్టీ ప్రతిష్టకు కావలసిన పనులు చేశారు. అధ్యక్షుడు చల్లా నాగులు మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలలో బిజెపి పార్టీ ఎమ్మెల్యే స్థానాలలో పోటీకి సిద్ధంగా ఉందని, మండల ప్రజలు బిజెపి పార్టీ పట్ల సానుకూలంగా ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రతి ఒక్క నాయకులు, కార్యకర్తలు స్థానిక సంస్థలలో విజయం కోసం కృషి చేయాలని పార్టీ ప్రతిష్టకు మరింత సాయ సహకారాలు అందించి మండలంలో కాషాయం జెండా ఎగరాలని పంచాయతీలకు నిధులు కేంద్ర ప్రభుత్వం నుంచే నిధులు వస్తాయని బిజెపి పార్టీని పంచాయతీలలో గెలిపిస్తే మరింత వేగవంతంగా అభివృద్ధి చెందుతాయాని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గన్న మిశ్రా జిల్లా కార్యదర్శి సురేందర్ రెడ్డి జిల్లా కౌన్సిల్ నెంబర్ గాదె కృష్ణారావు మండల ప్రధాన కార్యదర్శి రాయల రమేష్, పెరికకిరణ్ ఉపాధ్యక్షులు వేము రజిత మండల కార్యదర్శిగా చల్ల నరేష్ తమ్మిశెట్టి కృష్ణ మండల నాయకులు చౌడ నాగేశ్వరరావు కటిక నరసింహారావు మర్సకట్ల బాబురావు,సాయి కృష్ణ సంగీతం సాయి చందు గుండెల గురునాథ మండల నాయకులు పాల్గొనడం జరిగింది

## ఫుట్‌పాత్ నిర్మాణ పనుల్లో నాణ్యతతో రాజీ పడొద్దు

**ఖమ్మం, మహా:** ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని ఇల్లందు క్రాస్ రోడ్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు జరుగుతున్న ఫుట్‌పాత్ నిర్మాణ పనులను మున్సిపల్ కమిషనర్ శనివారం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పనుల తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ, నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల విషయంలో, ముఖ్యంగా ఫుట్‌పాత్ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని స్పష్టం చేశారు. నిర్దేశిత ప్రమాణాలను ఖచ్చితంగా పాటిస్తూ పనులను కొనసాగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధానంగా పాదచారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారికి సురక్షితంగా మరియు సౌకర్యవంతంగా ఉండేలా ఫుట్‌పాత్‌లను తీర్చిదిద్దాలని కమిషనర్ సూచించారు. ఫుట్‌పాత్ వెంబడి అవసరమైన గ్రీనరీని ఏర్పాటు చేయడంతో పాటు, డ్రైనేజ్ సదుపాయాలు సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. పాదచారుల రాకపోకలకు ఆటంకం లేకుండా మార్గం సుగమంగా ఉండేలా నగరపాలక సంస్థ తరఫున నిరంతర పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. నగర అభివృద్ధి పనులు వేగవంతంగా, అదే సమయంలో నాణ్యతతో పూర్తి కావడానికి అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు.





## నాగేశ్వరరావు కుటుంబానికి కొర్సా రమేష్ ఆర్థిక సాయం

**జూలూరుపాడు, మహా:** మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన కోరం నాగేశ్వరరావు గత పది రోజుల క్రితం కిడ్నీ వ్యాధితో బాధపడుతూ కన్నుమూశారు. దుఃఖంతో ఉన్న బాధిత కుటుంబాన్ని శనివారం గ్రామస్తులు పలువురు పరామర్శించి, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గ్రామ కాంగ్రెస్ నాయకుడు కొర్సా రమేష్ బాధిత కుటుంబానికి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఉసికల వెంకటేశ్వర్లు, చంద్రుగొండ అడ్డా ఆటో యూనియన్ అధ్యక్షుడు మలకం వీరభద్రం, మలకం నాగరాజు, కల్తీ హనుమంతరావు, సతీష్, ఈసం రవీందర్, మందరకల తిరుమలేష్ పాల్గొన్నారు.

## నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన ఐపీఎస్ ఆఫీసర్ వసుంధర యాదవ్

**చింతకాని,మహా:** మండల పరిధి రామకృష్ణాపురం గ్రామంలో నామినేషన్ ప్రక్రియను శనివారం ఐపీఎస్ వసుంధర యాదవ్ పరిశీలించినారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏసిపి. మరియువైరా ఏసిపి. మరియు చింతకాని ఎస్సై.వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లందులో కలకలం



**ఇల్లందు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలంలో స్థానిక ఎన్నికల వేళ ఊహించని పరిణామం చోటుచేసుకుంది. సుభాష్ నగర్‌కు చెందిన బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ వల్లాల మంగమ్మ అదృశ్యమైన ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ఎన్నికల హడావిడి మొదలైన వేళ మంగమ్మ శుక్రవారం రాత్రి నుంచి కనిపించకుండా పోవడంతో ఆమె కుటుంబ సభ్యులు, పార్టీ వర్గాల్లో ఆందోళన నెలకొంది. మంగమ్మ భర్త వల్లాల నరసయ్య తెలిపిన వివరాల ప్రకారం.. ప్రస్తుత ఎన్నికల్లో ఆమె మరోసారి సర్పంచ్‌గా పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నారు. డిసెంబర్ 3వ తేదీన ఆమె నామినేషన్ దాఖలు చేయాల్సి ఉంది. అయితే శుక్రవారం రాత్రి ఆమె హఠాత్తుగా కనిపించకుండా పోయారు. కుటుంబ సభ్యులు ఫోన్ ద్వారా సంప్రదించేందుకు ప్రయత్నించగా, ఫోన్ స్విచ్ ఆఫ్ వస్తుండటంతో వారి ఆందోళన మరింత పెరిగింది. చుట్టుపక్కల ప్రాంతాల్లో, బంధువుల ఇళ్లలో వెతికినప్పటికీ ఆమె ఆచూకీ లభించలేదు. దీంతో నరసయ్య శనివారం ఇల్లందు పోలీస్ స్టేషన్‌లో తన భార్య కనిపించడం లేదంటూ ఫిర్యాదు చేశారు. ఎన్నికల సమయంలో అభ్యర్థిగా బరిలో దిగుతున్న మహిళా నాయకురాలు అదృశ్యం కావడం, మరో రెండు రోజుల్లో నామినేషన్ వేయాల్సి ఉండటంతో ఈ ఘటనపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

# మణుగూరు టు రామగుండం రైల్వే లైన్ పనుల్లో కదలిక

**మణుగూరు, మహా:** గత కొన్ని ఏళ్లుగా మణుగూరు ఏరియా ప్రజలు ఎదురుచూస్తున్న మణుగూరు టు రామగుండం కొత్త రైల్వే లైన్ నిర్మాణానికి సంబంధించిన పనుల్లో కదలిక ప్రారంభమైంది. ఈ మేరకు రైల్వే లైన్ కు సంబంధించిన డీపీఆర్ కు శనివారం కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయ అంగీకారాన్ని ఇచ్చినట్లు సమాచారం. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన వివరమైన ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) పూర్తయి రైల్వే బోర్డుకు సమర్పించినట్టు సోషల్ మీడియా వేదికగా ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలో రైల్వే శాఖ గతంలో జారీ చేసిన గెజెట్ నోటిఫికేషన్ మేరకు భూసేకరణ ప్రక్రియ కూడా ప్రారంభ దశలో నిలిచింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, పెద్దపెల్లి జిల్లాల మీదుగా రైల్వే లైన్ నిర్మించనున్న మండలాల్లో సర్వే బృందాలు గ్రామాల వారీగా భూ వివరాలు సేకరిస్తున్నాయి. భూసేకరణకు సంబంధించిన క్లస్టర్ మాప్‌లు, ప్రాథమిక యాజమాన్య జాబితాల తయారీ పనులు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ప్రాజెక్టు పూర్తి అయితే కోల్‌ఫీల్డ్స్ ప్రాంతానికి రవాణా సౌకర్యాలు మెరుగుపడటమే కాకుండా, మణుగూరు, కొత్తగూడెం ప్రాంతంలో పరిశ్రమల విస్తరణకు పెద్ద తోడ్పాటు లభిస్తుందని ప్రజాప్రతినిధులు అభిప్రాయపడుతున్నారు. స్థానికంగా కూడా ఈ రైల్వే లైన్ ప్రక్రియ వేగంగా పూర్తవ్వాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రాబోయే రైల్వే బడ్జెట్‌లో ఈ ప్రాజెక్టుకు నిధుల కేటాయింపుపై స్పష్టత రావచ్చని అధికారులు సూచిస్తున్నారు. నిధులు విడుదలైతే సర్వే, భూసేకరణ అనంతరం నిర్మాణ పనులు దశలవారీగా ప్రారంభం కానున్నాయి.




# మణుగూరు మండలంలో.. ముగిసిన స్థానిక నామినేషన్ల పర్వం

## 14 పంచాయతీలు, 132 వార్డులకు నామినేషన్లు

## సర్పంచ్ స్థానాలకు 83, వార్డులకు 441 మంది దాఖలు







**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో స్థానిక సంస్థల తొలి విడత ఎన్నికల నామినేషన్ల పర్వం శనివారం హోరాహోరీగా ముగిసింది. చివరి రోజు పెద్ద సంఖ్యలో అభ్యర్థులు బరిలోకి దిగడంతో మండలవ్యాప్తంగా ఎన్నికల రణరంగం కనిపించింది. స్థానికంగా కుదిరిన పొత్తులతో కాంగ్రెస్, సిపిఐలు కలిసి నామినేషన్లు దాఖలు చేయగా, బీఆర్ఎస్, టిడిపి, సీపీఎం కూటములు మరోవైపు పోటీలోకి దిగినట్లు ప్రచారం సాగుతోంది. ఈసారి బిజెపి ఒంటరిగానే పోరుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. మణుగూరులో సమితి సింగారం, కూనవరం మేజర్ పంచాయతీలను కలుపుకొని మొత్తం 14 పంచాయతీలు ఉన్నాయి. చివరి రోజు సర్పంచ్ స్థానానికి 59 మంది అభ్యర్థులు, వార్డులకు 345 మంది నామినేషన్లు దాఖలు చేశారు. మొత్తం మీద నామినేషన్ల చివరి గడువు ముగిసే సరికి సర్పంచ్ స్థానానికి 83 మంది, 132 వార్డులకు 441 మంది అభ్యర్థులు ఎన్నికల పోటీ బరిలో నిలిచారు. అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన అనంతరం డిసెంబర్ 3న ఉపసంహరణలు ముగియగా, అదే రోజు ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా వెలువడనుంది. స్థానికంగా జరిగిన అంతర్గత పొత్తులతో పోటీలో ఉన్న అభ్యర్థులు ఇప్పటికే ప్రచార వ్యూహరచనలో నిమగ్నమయ్యారు. పంచాయతీల వారీగా ఓటర్ల జాబితాలను బల్లమీద పెట్టుకొని ఓటు బ్యాంకుల లెక్కలు వేసుకుంటున్నారు. ప్రత్యర్థుల బలాబలాలను విశ్లేషిస్తూ, మద్దతు బలగాలను సమీకరిస్తున్నారు. ఓటర్లను ఆకట్టుకునేందుకు పలువురు అభ్యర్థులు ప్రత్యేక ప్రచార బృందాలను ఏర్పాటు చేసుకున్నట్లు సమాచారం. కొందరు ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను పలకరిస్తుండగా, మరికొందరు గ్రామ పెద్దలు, సంఘ నేతలతో భేటీలు నిర్వహించి మద్దతు పొందే ప్రయత్నాల్లో ఉన్నారు. పొత్తులు, ప్రత్యర్థితాలు, అంతర్గత సమీకరణలు ముగియడంతో ఇక మిగిలింది ప్రజల తీర్పు మాత్రమే. డిసెంబర్ 11న జరిగే పోలింగ్‌తో ఈ రాజకీయ సమీకరణలన్నింటికీ తుది ముద్ర పడనుంది. ఎవరికి మెజారిటీ..? ఎవరి పంచాయతీ..? ఎవరికి ప్రజల ఆశీర్వాదం..? అన్నదాన్ని ఓటరు మహాశయులు చెప్పే తీర్పే నిర్ణయించనుంది.

# రేపల్లెవాడ గ్రామపంచాయతీ సర్పంచ్ పదవి ఏకగ్రీవం



**చింతకాని, మహా:** చింత కాని మండల పరిధి, లోని రేపల్లెవాడ గ్రామ పంచా యతీ సర్పంచ్ పదవి ఏకగ్రీవం ఖరారైంది. ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుపల్లి భాస్కర్ గౌడ్ కుమారుడు యువ నాయకులు మడిపల్లి రాంప్రసాద్ సతీమణి మడిపల్లి అంబికను తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వారి సతీమణి నందిని ఆశీస్సులతో రేపల్లెవాడ గ్రామ సర్పంచిగా ఎన్ని కబాడీ ఎంత సంతోషకరంగా ఉందని నూతన సర్పంచ్ కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు.

# లైసెన్స్ లేని వ్యాపారికి జరిమానా

## లైసెన్స్ లేని వ్యాపారులకు పంట అమ్మవదు: ఏఎంసీ కార్యదర్శి నరేష్‌కుమార్



**కారేపల్లి, మహా :** లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తున్న వ్యాపారి నుండి మార్కెట్ ఫీజ్‌తో పాటు జరిమానా వసూలు చేసినట్లు ఇల్లందు మార్కెట్ కమిటి కార్యదర్శి నరేష్‌కుమార్ తెలిపారు. ఖమ్మం కి చెందిన కే.వెంకటరమణ అనే వ్యాపారి లైసెన్స్ లేకుండా గ్రామాల్లో ధాన్యం కొనుగోలు చేస్తుండగా పట్టుకున్న మార్కెటింగ్ అధికారులు వ్యాపారి వద్ద నుండి రూ.2800 మార్కెట్ ఫీజు, రూ.10వేల జరిమానా విధించినట్లు తెలిపారు. వ్యాపారులు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని, లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు లైసెన్స్ లేని వ్యాపారులకు పంటను అమ్మి మోసపోవద్దని కోరారు. ఈకార్యక్రమంలోమార్కెట్ సిబ్బంది సీహెచ్.లక్ష్మయ్య, జీ.రంజిత్, వై.మధు, ఐ.సందీప్, ఈ. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గోవిందాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా నామినేషన్ వేసిన ఇరుగు కుమారి(బుజ్జి)

గోవిందాపురం ఎల్ గ్రామంలో టిడిపి బలపరిచిన కాంగ్రెస్ సర్పంచిగా నామినేషన్ వేసిన ఇరుగు కుమారి (బుజ్జి) కాంగ్రెస్ కార్యకర్తలు టిడిపి కార్య కర్తలు అభిమానులు సానుభూతిపరులు ఆనంద ఉత్సాహభరితంగా ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేయడం జరిగింది అదేవిధంగా వార్డు నెంబర్లు కూ డా నామినేషన్ వేయడం జరిగింది. 1 వార్డ్ ఇరుగు నాగభూషణం 2 వార్డ్ కళ్యాణపు నాగేశ్వరరావు3, ఉమ్మినేని ప్రత్యూష 4 వార్డ్ జట్టం బాబు కిరణ్. 5 వార్డ్ బంక ఝాన్సీ 6 వార్డ్ ధరంపురి సత్యనారాయణ 7 వార్డ్ వడ్నానపు అప్పమ్మ 8 వార్డ్ నరుకుల లక్ష్మి 9 వార్డ్ కొమ్ము స్వామి దాసు 10 వార్డ్ దాసరి అభిషేక్ పేర్కొన్నారు.



FOLLOW: @ANNTELUGU
30-11-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# ఖమ్మం ఖిల్లాలో రేవంత్ మ్యాజిక్



**ఖమ్మం బ్యూరో, మహా:** తెలంగాణ రాజకీయాలకు ఖమ్మం జిల్లా ఎప్పుడూ ఒక ప్రయోగశాలనే. ఇక్కడ రాజకీయం వేడి రాష్ట్రమంతటికీ తగులుతుంది. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు అఖండ విజయాన్ని అందించిన ఈ గడ్డపై, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అంశం చిచ్చు పెడుతుందని, ముఖ్యంగా కాంగ్రెస్ లోని గ్రూపు రాజకీయాలు రచ్చకెక్కుతాయని, బీఆర్ఎస్ దీన్ని అడ్వాంటేజ్ గా తీసుకుంటుందని అంతా భావించారు. కానీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేసిన ఒక్క అడుగు.. ఖమ్మం జిల్లా రాజకీయ ముఖచిత్రాన్ని మార్చేసింది. ఉమ్మడి జిల్లాలో తనదైన శైలిలో చక్రం తిప్పుతూ, గ్రూపుల గోలకు చెక్ పెట్టి, ప్రతిపక్షాలకు గొంతు లేకుండా చేసిన రేవంత్ రెడ్డి 'పొలిటికల్ స్క్రీన్ ప్లే' ఖమ్మం జిల్లాలో ఇప్పుడు హాట్ టాపిక్. రాష్ట్రంలో ఎక్కడో కానీ, ఖమ్మం జిల్లాలో రాజకీయం అంటేనే గ్రూపుల కుమ్ములాటలు. ముగ్గురు మంత్రులు, సీనియర్ నాయకులు ఉన్న ఈ జిల్లాలో స్థానిక సంస్థల టికెట్ల పంపకం ఒక యుద్ధాన్నే తలపిస్తుందని, ఇదే అదనుగా బీసీలకు అన్యాయం జరిగిందంటూ బీఆర్ఎస్ పెద్ద ఎత్తున ఉద్యమిస్తాయని విశ్లేషకులు అంచనా వేశారు. కానీ, రేవంత్ రెడ్డి అనే 'మాస్టర్ మైండ్' ముందు ఈ అంచనాలన్నీ పటాపంచలయ్యాయి. కోర్టు తీర్పును సాకుగా చూపి రిజర్వేషన్ల అంశాన్ని పక్కన పెట్టిన రేవంత్, ఖమ్మం జిల్లాలో అమలు చేసిన 'ఫ్రీ హ్యాండ్' ఫార్ములా ఇప్పుడు విపక్షాలను దిక్కుతోచని స్థితిలో పడేసింది. ఖమ్మం జిల్లాలో ప్రధానంగా కాంగ్రెస్ కు తిరుగులేదు. కానీ పార్టీలో అంతర్గత పోరు ఎక్కువ. దీన్ని గ్రహించిన రేవంత్ రెడ్డి.. స్థానిక సర్దుబాట్లకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడమే ఆయన వేసిన మాస్టర్ స్ట్రోక్. దీంతో ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల్లోని గ్రామాల్లో విచిత్రమైన పొత్తులు తెరపైకి వచ్చాయి. నిన్నటి వరకు ఉప్పు-నిప్పులా ఉన్న కాంగ్రెస్, బీఆర్ఎస్ క్యాడర్.. తమ ఉమ్మడి శత్రువులను ఓడించడానికి చేతులు కలిపాయి. ఇంకొన్ని చోట్ల కాంగ్రెస్, సీపీఐ, సీపీఎంలు కలిసి కట్టుగా బరిలోకి దిగాయి. ఈ 'కన్ఫ్యూజన్ పాలిటిక్స్' వల్ల జిల్లాలో బీసీ రిజర్వేషన్ల అంశం అసలు చర్చకే రాకుండా పోయింది. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో బలమైన క్యాడర్ ఉన్న బీఆర్ఎస్ పార్టీకి ఇది కోలుకోలేని దెబ్బ. రాష్ట్ర స్థాయిలో కేసీఆర్, కేటీఆర్ లు కాంగ్రెస్ పై విమర్శలు చేస్తున్నా, ఖమ్మం జిల్లాలో మాత్రం గులాబీ జెండా మోసే కార్యకర్తలు కాంగ్రెస్ నాయకులతో కలిసి నామినేషన్లు వేస్తున్నారు. తమ క్యాడరే కాంగ్రెస్ తో అంటకాగుతుంటే, ఇక జిల్లా బీఆర్ఎస్ నాయకులు రేవంత్ రెడ్డిని విమర్శించే దమ్ము లేక చేతులు ఎత్తేశారు. అటు మంత్రుల మధ్య ఉన్న ఆధిపత్య పోరును కూడా రేవంత్ ఈ 'స్థానిక స్వేచ్ఛ' అనే మంత్రంతో చల్లార్చేశారు. ఎవరికి వారు తమ అనుచరులను గెలిపించుకునే పనిలో పడటంతో, పార్టీపై వ్యతిరేకత రానివ్వకుండా రేవంత్ జాగ్రత్తపడ్డారు. బీసీలకు అన్యాయం జరిగిందనే నినాదంతో ఖమ్మం గడ్డపై కాంగ్రెస్ ను దెబ్బకొట్టాలనుకున్న విపక్షాల పాచికలు పారలేదు సరికదా, అసలు వారి ఉనికే ప్రశ్నార్థకంగా మారింది. రేవంత్ రెడ్డి చాకచక్యం వల్ల ఇప్పుడు ఖమ్మం జిల్లాలో "కాంగ్రెస్ వర్సెస్ విపక్షాలు" అనే యుద్ధం కాస్తా.. "అందరూ మనోళ్లే" అనే స్థాయికి వచ్చేసింది. ఇది కచ్చితంగా రేవంత్ రెడ్డి రాజకీయ పరిణతికి, క్షేత్రస్థాయి వాస్తవాలను గ్రహించే శక్తికి నిదర్శనం. మొత్తానికి, రాజకీయ చైతన్యం ఎక్కువగా ఉండే ఖమ్మం జిల్లాలోనే విపక్షాలను 'సైలెంట్' చేయగలిగారంటే, రేవంత్ రెడ్డి వ్యూహం ఎంత పదునుగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఖమ్మం ఖిల్లాపై మరోసారి తన పట్టును నిరూపించుకున్న రేవంత్, రాబోయే రోజుల్లోనూ ఇక్కడ తానే 'సుప్రీం' అని చాటిచెప్పారు.

# భద్రాచలంలో భారీ సైబర్ మోసం

**భద్రాచలం, మహా:** సైబర్ నేరగాళ్లు కొత్త పంథాలో అమాయకులను నిలువునా ముంచుతున్నారు. ఆన్‌లైన్ ట్రేడింగ్, అధిక లాభాల పేరుతో ఆశ చూపి కోట్లలో కొల్లగొడుతున్నారు. తాజాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో జరిగిన ఓ భారీ సైబర్ మోసం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. భద్రాచలానికి చెందిన లకావత్ వెంకటేశ్వర్లుకు ఫేస్‌బుక్ ద్వారా శరణ్యరెడ్డి అనే మహిళతో పరిచయం ఏర్పడింది. కొద్ది రోజులు చాటింగ్ చేసిన ఆమె, బాధితుడితో నమ్మకాన్ని పెంచుకుంది. ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయని నమ్మబలికింది. ఆమె మాటలు నమ్మిన వెంకటేశ్వర్లు మొదట విడతగా రూ. 32 లక్షలు ట్రేడింగ్‌లో పెట్టారు. డబ్బు విత్‌డ్రా కాకపోవడంతో వెంకటేశ్వర్లు శరణ్యరెడ్డిని సంప్రదించారు. అకౌంట్‌లో ఉన్నది విదేశీ కరెన్సీ అని, దానిని విత్‌డ్రా చేయాలంటే ముందుగా టాక్స్ చెల్లించాలని ఆమె నమ్మించింది. దీంతో బాధితుడు విడతల వారీగా మరో రూ. 1.16 కోట్లు ఆమె సూచించిన ఖాతాలకు పంపించారు. ఆ తర్వాత నుంచి ఆమె ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు భద్రాచలం టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. సైబర్ క్రైమ్ పోలీసుల సహాయంతో దర్యాప్తు చేస్తున్నారు. ప్రస్తుతానికి ఒక ఖాతాను గుర్తించి అందులో ఉన్న రూ. 7 లక్షలను హోల్డ్ (స్తంభింపజేసినట్లు) చేసినట్లు టౌన్ సీఐ నాగరాజు తెలిపారు. ఆన్‌లైన్ పరిచయాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.



**లాభాల పేరుతో మాయాజాలం..**

బాధితుడు పెట్టుబడి పెట్టిన కొద్ది రోజులకే లాభాలు వచ్చినట్లు నమ్మించేందుకు, సైబర్ నేరగాళ్లు ఒక నకిలీ ట్రేడింగ్ అకౌంట్‌ను సృష్టించారు. అందులో వెంకటేశ్వర్లు ఖాతాలో రూ.2.40 కోట్ల నగదు జమ అయినట్లు చూపించారు. ఆ భారీ మొత్తాన్ని చూసిన బాధితుడు ఆనందంతో విత్‌డ్రా చేయడానికి ప్రయత్నించాడు.

## మేజర్ పంచాయతీ అభ్యర్థిగా పసుపులేట శ్రీలత



**నేలకొండపల్లి, మహా :** స్థానిక మేజర్ పంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి గా పసుపులేటి శ్రీలత ను నియమించారు. శనివారం క్యాంపు కార్యాలయంలో ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో జరిగిన మేజర్ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ సమావేశంలో అభ్యర్థిగా ప్రకటించారు. ఈ సందర్భంగా దయాకర్రెడ్డి మాట్లాడారు....మేజర్ పంచాయతీ లో విద్యావంతురాలు, శ్రీలత ను భారీ మెజార్టీ తో గెలిపించాలని పిలుపునిచ్చారు. మేజర్ పంచాయతీ అభివృద్ధి పై మంత్రి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోడాలి' గోవిందరావు. మాజీ సర్పంచ్ లు వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, వెంకన్న, నాయకులు మైశా శంకర్. బొందయ్య, శ్రీనాధ్. సుభాన్, వెంకటేశ్వర్లు, కడియాల నరేష్. కె. రమేష్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వేయాలని గ్రామస్తుల అందోళన



**కారేపల్లి, మహా:** కంకరతేలిన రహదారిపై నరకయాతన పడుతున్నామని ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవటం లేదని ఆరోపిస్తూ శనివారం రేగులగూడెం గ్రామపంచాయతీ ప్రజలు అందోళనకు దిగారు. 2006లో ప్రధానమంత్రి సడక్ యోజన క్రింద గేటుకారేపల్లి రైల్వే గేటు నుండి అనంతారం మీదిగా గోవింద్‌తండా వరకు బీటీ రోడ్డు మంజూరైంది. దానిని గుత్తేదారు పనులు మధ్యలోనే ఆపి వేయటంతో 20 ఏండ్లుగా కంకర తేలిన రహదారిపై రాకపోకలు సాగిస్తూ 10 గ్రామాల ప్రజలు అవస్థులు పడుతున్నారు. అనంతారం నుండి గోవింద్‌తండా వరకు తర్వాత కాలంలో బీటీ అయినా రైల్వే గేట్ నుండి అనంతారం 2 కిలోమీటర్లు మాత్రం బీటీ కాలేదు. దానిపై మంత్రులు, ఎమ్మెల్యే, ఎంపీలు, కలెక్టర్లకు వినతులు ఇచ్చినా స్పందన లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. రోడ్డు నిర్మాణానికి స్పష్టమైన హామీ ఇవ్వకుంటే స్థానిక సంస్థల ఎన్నికలను సైతం బహిష్కరిస్తామని గ్రామస్తులు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో గ్రామపెద్దలు ఈసం ఐలయ్య, పిట్టల వెంకటేశ్వర్లు, ఆవుల కృష్ణసాగర్, రెడ్డిబోయిన రాంకోటి, ఆవుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కంచే చేను మేస్తే.. జింకలకు దిక్కెవరు?

**ఖమ్మం బ్యూరో, మహా:** ప్రకృతి రమణీయతకు, పర్యావరణ సమతుల్యతకు ప్రతీకగా నిలవాల్సిన అభయారణ్యం నేడు వన్యప్రాణులకు మరణశయ్యగా మారుతోంది. సందర్శకులకు ఆహ్లాదాన్ని పంచాల్సిన ఉద్యానవనం, అక్రమార్కుల విందు వినోదాలకు అడ్డాగా మారిందనే ఆరోపణలు సత్తుపల్లిలో సంచలనం సృష్టిస్తున్నాయి. అధికారుల నిర్లక్ష్యం ఒకవైపు, వేటగాళ్ల దురాగతం మరోవైపు వెరసి మూగజీవాల ప్రాణాలను హరిస్తున్నాయి. సాక్షాత్తు అటవీ శాఖ అధికారులే వేటగాళ్లకు సహకరించారన్న వార్తలు ఇప్పుడు జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. సత్తుపల్లి పట్టణ పరిధిలోని వేంసూరు రోడ్డులో సుమారు 375 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న నీలాద్రి అర్బన్ పార్కు వన్యప్రాణుల పాలిట ప్రమాదకరంగా పరిణమించింది. పచ్చని చెట్లు, ఆహ్లాదకరమైన వాతావరణం మధ్య స్వేచ్ఛగా విహరించాల్సిన జింకలు వరుసగా మృత్యువాత పడుతుండటం పర్యావరణ ప్రేమికులను



కలచివేస్తోంది. పార్కు నిర్వహణలో లోపాలు, అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో వీధి కుక్కలు పార్కులోకి చొరబడి జింకల ప్రాణాలను తీస్తున్నాయి. అయితే, కేవలం కుక్కల దాడులే కాకుండా, పార్కులో తుపాకీ కాల్పుల శబ్దం వినిపించడం, బయటి వ్యక్తులు యథేచ్ఛగా లోపలికి ప్రవేశించి జింకలను వేటాడటం వంటి ఘటనలు తీవ్ర ఆందోళన రేకెత్తిస్తున్నాయి. అటవీ సంపదను కాపాడాల్సిన కొందరు అధికారులే భక్షకులుగా మారారన్న ఆరోపణలు ఇప్పుడు గుప్పుమంటున్నాయి. ఇటీవల జరిగిన ఒక విందు కార్యక్రమం కోసం ఆగంతకులు పార్కులోకి ప్రవేశించి, గన్ ద్వారా జింకలను కాల్చి చంపారని, ఆ మాంసాన్ని వీఐపిలకు వడ్డించారని పలువురు జిల్లా అటవీ శాఖ ఉన్నతాధికారికి ఫిర్యాదు చేశారు. స్థానిక ఫారెస్ట్ సిబ్బంది సహకారంతోనే ఈ తంతు జరిగిందన్న ఆరోపణలు రావడంతో ఒక్కసారిగా కలకలం రేగింది. ఈ వ్యవహారం మీడియాలోనూ, పత్రికల్లోనూ ప్రముఖంగా రావడంతో స్పందించిన జిల్లా ఫారెస్ట్ అధికారి తక్షణ విచారణకు ఆదేశించారు. ఈ ఘటనపై నిగ్గు తేల్చేందుకు జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు శనివారం సత్తుపల్లికి చేరుకున్నారు. నీలాద్రి అర్బన్ పార్కులోని ఘటనా స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన విచారణ బృందం, స్థానిక రేంజ్ ఆఫీసర్, బీట్ ఆఫీసర్ల నుండి వివరాలు సేకరించింది. వన్యప్రాణులకు రక్షణ కవచంలా ఉండాల్సిన అధికారులే, వేటగాళ్లకు మార్గదర్శకులుగా మారడంపై జంతు ప్రేమికులు మండిపడుతున్నారు. ఇది ముమ్మాటికీ "కంచే చేను మేసిన" చందంగా ఉందని, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు, విచారణ సమయంలో మీడియా ప్రతినిధులను అనుమతించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. టాస్క్ ఫోర్స్ అధికారులు పార్కును సందర్శించిన వేళ, వివరాలు సేకరించేందుకు వెళ్లిన మీడియాను అధికారులు అడ్డుకున్నారు. దీనిపై మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, పూర్తిస్థాయి దర్యాప్తు జరుగుతోందని, విచారణ పూర్తయిన వెంటనే వాస్తవాలను వెల్లడిస్తామని చెప్పి అధికారులు దాటవేశారు. ఏది ఏమైనా, అర్బన్ పార్కులో జరుగుతున్న ఈ అరాచకాలపై నిష్పక్షపాత విచారణ జరిపి, మూగజీవాలను బలితీసుకున్న వారిని కఠినంగా శిక్షించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.